మటన్ ధమ్ బిర్యానీ మా ప్రత్యేకత
Cell:9966002727
భాషా భాయ్ మినీ ఫ్యామిలీ రెస్టారెంట్
వెజ్ & నాన్ వెజ్
Quality & Taste Guaranteed
- బిర్యానీస్
- పులావ్స్
- కర్రీస్
- చైనీస్
- ఇండియన్
- తందూరి
Shop No: 7 Police Ground Complex
Lakshmi Talkies Centre Machilipatnam

APTEL/2015/65279

Postal Reg.No. MPM/L22/VNEWS/22-24

V న్యూస్

మన ఊరు - మన వార్తలు
తెలుగు దినపత్రిక

e-mail : vnewsmachilipatnam@gmail.com
e-mail : vnewsindia@gmail.com

SRI VENKATA VIJAYA
AUTO CAR SPLASH
WE WASH GENTLY, WE ALIGN QUICKLY
మార్కెట్ యార్డ్ గేటు ఎదురుగా, మాచవరం, మచిలీపట్నం.
We Do 3D Wheel Alignment, High Speed Car Foam Wash
గమనిక : మా వద్ద మొదటి సారి, WHEEL ALIGNMENT, WHEEL BALANCING & TYRE CHANGING చేయించుకున్న రోజు నుండి 15 రోజుల మధ్యలో ఒక సారి CAR FULL BODY WASH ఉచితంగా చేయబడును.
CAR FULL BODY WASH చేయించుకున్న రోజు నుండి 15 రోజుల మధ్యలో ఒక సారి WHEEL ALIGNMENT, ఉచితంగా చేయబడును.
పండుగలు మరియు ఆదివారములు పని చేయబడును
Prop : AVVN. Krishna Bandaru
Cell : 9032128666
6305677935
మా వద్ద అన్ని కంపెనీల టైర్లు ఆఫర్ రేట్లకే లభించును

సంపుటి :9 సంచిక : 219 మచిలీపట్నం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, ఖమ్మం, వైఎస్ఆర్ కడప, ఒంగోలు, పొట్టి శ్రీరాములు నెల్లూరు 14-01-2023 శనివారం పేజీలు :4 వెల : రూ.3/-

శ్రీ కామాక్షి రత్నాంబరేశ్వర స్వామి వారి దేవస్థానము
దేవి సెంటర్(మార్కెట్ సెంటర్), చిలకలపూడి, మచిలీపట్నం-2
ది.3-2-2023 నుండి ది.05-2-2023 వరకు
ధ్వజస్తంభము, పాలరాతి శ్రీ సాయిబాబా గారి విగ్రహం, 9 జంట నాగేంద్రస్వామి విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమాలు జరుగును
5వేలకు పైగా ఇచ్చే దాతలపేర్లు శిలాఫలకంపై చెక్కి దేవస్థానంలో ఏర్పాటు చేయబడును
మరిన్ని వివరములకు సంప్రదించవల్సిన ఫోన్ నెంబర్లు :
సారేపల్లి వీరబ్రహ్మం(చిరంజీవి) Cell: 9052036575
కడకుదిటి తుకారం Cell:9291238885
మానేపల్లి దుర్గారావు Cell:9248095360

సరికొత్త రుచులతో..
రామానాయుడుపేటలో కుల్ఫీహౌస్
9908844425
KULFI HOUSE
PREMIUM KULFI
ONLINE delivery
we Undertake
Party Orders
Marraige Orders
రామానాయుడుపేట, పేర్నినాని ఇంటి దగ్గర, మచిలీపట్నం

V. FASHIONS
Gents & Ladies Wear
క్రిస్మస్ మరియు సంక్రాంతి ఆఫర్స్
ప్రతి కొనుగోలుపై డిస్కౌంట్ కలదు
లేడీస్ వేర్ పై
50% వరకు తగ్గింపు
కుర్తీస్ 1+1 ఆఫర్
*Conditions Apply
రాజాగారిసెంటర్, కర్నాటక బ్యాంక్ ఎదురుగా, మచిలీపట్నం
సెల్: 7200494555

మా ఖాతాదారులకు
సంక్రాంతి శుభాకాంక్షలు...!
9985667007
9290879322
బాబులా బిర్యాని
- చికెన్ ధమ్ బిర్యాని - మటన్ ధమ్ బిర్యాని - చికెన్ రోస్టు
మున్సిపల్ పార్కు పక్కన, రాజాగారి సెంటర్, మచిలీపట్నం.

సంక్రాంతి శుభాకాంక్షలతో....
50 YEARS anniversary
శ్రీ సాయినాథ్ ఎంటర్‌ప్రైజెస్
క్లాత్ బజార్, మచిలీపట్నం - 521 001
50వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా స్పెషల్ ఆఫర్స్
మీ ఇంట్లో వున్న పాత మిక్సీ, గ్రైండర్, గ్యాస్ స్టౌవ్, కుక్కర్, ఫ్యాన్ ఏదైనా ఒకటి తీసుకుని రండి!
Special Exchange Offer
రూ. 4,990/- విలువ గల లక్ష్మి టేబుల్ టాప్ గ్రైండర్ లేదా రూ. 3290/-లు విలువ చేసే మారాజ్ 4 జార్స్ మిక్సీ కేవలం రూ. 1499/-లకే లేదా రూ. 1999/-విలువ గల SS గ్యాస్ స్టౌవ్ కేవలం రూ. 999/- లకే తీసుకువెళ్ళండి.
రూ. 1499/- రూ. 1499/- రూ. 999/-
ఫోన్ : 08672-222939, సెల్ : 8977895429

సంక్రాంతి శుభాకాంక్షలతో.... బి.శ్రీనివాసరావు, 9290585967
వరసిద్ధి
బాంబే ఫ్యాషన్స్
కాటన్ ప్యాంట్స్ టూన్ జీన్స్ కాటన్ షర్ట్స్ జీన్స్ ప్యాంట్స్
రేటు తక్కువలో ఎక్కువ ఫ్యాషన్స్...కలవు
రూ.349/-
లైక్రా షర్ట్స్ లైక్రా ప్యాంట్స్ జీన్స్ షర్ట్స్
రూ.399/- రూ.449/-
మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా, ఆంధ్రబ్యాంక్ పక్క సందు,
గజ్జల వారి వీధి, జగన్నాధపురం, మచిలీపట్నం.

జనవరి 31 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు

దిల్లీ : బడ్జెట్(2023-24) సమావేశాల నిర్వహణకు పార్లమెంటు సిద్ధమైంది. ఈ నెల 31 నుంచి ఏప్రిల్ 6వ తేదీవరకు బడ్జెట్ సెషన్ నిర్వహించనున్నట్లు పార్లమెంటు వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి శుక్రవారం వెల్లడించారు. మొత్తం 66 రోజుల వ్యవధిలో 27 రోజులు సభాకార్యకలాపాలు కొనసాగుతాయని తెలిపారు. తొలి రోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ప్రారంభోపన్యాసం చేయనున్నారు. 'అమృత్ మహోత్సవాల వేళ.. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం, కేంద్ర బడ్జెట్, ఇతర అంశాలపై చర్చల కోసం ఎదురు చూస్తున్న'ట్లు పహ్లాద్ జోషి ట్వీట్ చేశారు. డిపార్ట్‌మెంట్ సంబంధిత పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలు.. నిధుల డిమాండ్‌ను పరిశీలించేందుకు, వారి మంత్రిత్వ శాఖలు, విభాగాలకు సంబంధించిన నివేదికలను రూపొందించేందుకు గానూ ఫిబ్రవరి 14 నుంచి మార్చి 12 వరకు బడ్జెట్ సమావేశాలకు విరామం ఉంటుంది. బడ్జెట్ సమావేశాల తొలి విడతలో ఉభయ సభలు.. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ చేసే తీర్మానంపై చర్చించనున్నాయి. అలాగే, కేంద్ర బడ్జెట్‌పై చర్చకు ఆర్థిక మంత్రి సమాధానం ఇస్తారు. రెండో విడత బడ్జెట్ సమావేశాల్లో వివిధ మంత్రిత్వ శాఖలకు నిధుల కేటాయింపులపై చర్చించడం, బడ్జెట్‌కు ఆమోదం తెలపడం వంటివి చేపట్టనున్నారు.

తెలుగు ప్రజలకు సీఎం వైఎస్ జగన్ సంక్రాంతి శుభాకాంక్షలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే పండుగ సంక్రాంతి అని పేర్కొన్నారు.

ప్రజలంతా సంతోషంగా పండుగను జరుపుకోవాలని అభిలషించారు. ఈ మకర సంక్రాంతి రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి జీవితాల్లో మరింత ప్రగతితో కూడిన మార్పును తీసుకురావాలని ఆకాంక్షించారు. తెలుగు లోగిళ్లలో ప్రతిఇంటా ఆనందాల సిరులు వెల్లివిరియాలని సీఎం జగన్ ఆకాంక్షించారు.

పార్టీలు, కులాలు, ప్రాంతాలకు అతీతంగా రాష్ట్రాన్ని కాపాడుకోవాలి: చంద్రబాబు

చంద్రగిరి: రాష్ట్రాన్ని కాపాడుకోవటానికి పార్టీలు, కులాలు, ప్రాంతాలకు అతీతంగా కలిసికట్టుగా కృషి చేయాలని తెదేపా అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. సంక్రాంతి పండుగ జరుపుకొనేందుకు స్వగ్రామం నారావారిపల్లె వచ్చిన ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాష్ట్రంలో విధ్వంస పాలన కొనసాగుతోందన్న ఆయన.. ప్రతిపక్షాలను అణగదొక్కేందుకే చీకటి జీవోలు తెస్తున్నారని మండిపడ్డారు. సంస్కరణల ఫలాలు అందుకునే లోగా వైకాపా ప్రభుత్వం వచ్చి చెడగొట్టిందన్నారు.



ఈ సంక్రాంతి భవిష్యత్తు మీద భరోసా కోసం పోరాడే శక్తినిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్ఆర్ఐలు స్వగ్రామాలకు చేరుకుంటే సంక్రాంతికి కళ వస్తుందన్నారు. నూతన ఉత్సాహం కోసం ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగాలన్నారు. "తెలుగు జాతికి నేను ఇచ్చిన ఆయుధం ఐటీ. ఈ ప్రభుత్వానికి అభివృద్ధి చేయాలనే ధ్యాస లేకపోగా.. బ్రాండ్ డ్యామేజ్ ఇమేజ్ సొంతం చేసుకుంది. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తేనే ప్రజలు గుర్తిస్తారు. పవన్ కల్యాణ్ మీటింగ్ పెడితే తిడతారు. నేను మీటింగ్ పెడితే అక్కడ కుట్ర చేసి మనుషులను చంపి జీవోలు తీసుకొస్తారు. నా లెక్క ప్రకారం రాజకీయాలకు అర్హతలేని వ్యక్తులు వైకాపా నాయకులు. ప్రజాస్వామ్యంలో సేవా భావంతో పనిచేసే వ్యవస్థ రాజకీయం. ఈ వ్యవస్థలో రౌడీయిజం, గూండాయిజం, హత్యలు, కుట్రలు, కుతంత్రాలకు తావు లేదు. తప్పులు చేస్తూ ఆ తప్పులను కూడా పోలీసుల ద్వారా కప్పి పుచ్చుకోవాలని చూస్తున్నారు" అని చంద్రబాబు మండిపడ్డారు. మూడేళ్ల తర్వాత సంక్రాంతి పండుగకు నారావారి పల్లెకు విచ్చేసిన చంద్రబాబును అభిమానులు, నాయకులు, కార్యకర్తలు కలుసుకున్నారు.

బాలయ్యకు ఘన స్వాగతం..

సంక్రాంతి సంబరాల్లో పాల్గొనేందుకు నందమూరి బాలకృష్ణ కుటుంబ సభ్యులు నారావారిపల్లెకు చేరుకున్నారు. చంద్రబాబు కుటుంబంతో కలిసి వేడుకల్లో పాల్గొననున్నారు. తెలుగుదేశం నేత పులివర్తి నాని ఆధ్వర్యంలో బాలయ్యకు అభిమానులు ఘన స్వాగతం పలికారు.

సంక్రాంతి శుభాకాంక్షలతో....
సెల్ : 9908789241
8639490489
పద్మనాభుని నరసింహమూర్తి (శేఖర్)
విజయదుర్గ జనరల్ స్టోర్స్
హోల్‌సేల్ & రిటైల్
మా వద్ద నాణ్యమైన పచారీ సరుకులు
మొదలగునవి లభించును.
డో.నెం. 12-69, భద్రాద్రి రామాలయం కాంప్లెక్స్,
నవకళ సెంటర్, మచిలీపట్నం

అన్ని రకముల బంగారు ఆభరణముల పై
తరుగు 6% మాత్రమే
సంక్రాంతి ఫెస్టివ్ కలెక్షన్స్
Jan 2nd - 21st
ఎటువంటి మజూరి లేదు
రాళ్లపై ధర లేదు.
SINCE 1967
HYDER JEWELLERS
హైదర్ జ్యూయలర్స్
విజయవాడ రోడ్, మచిలీపట్నం. ఫోన్ : 96660 37777.
*T&C Apply

చైనాలో కొవిడ్.. మరో 3 నెలలు విజృంభణే..

బీజింగ్: చైనాలో కరోనా వైరస్ విజృంభిస్తోంది. మరో 2-3 నెలల వరకు అక్కడ కొవిడ్ గరిష్ఠ స్థాయి ఉంటుందని అంటువ్యాధుల నిపుణులు అంచనా వేశారు. అలాగే వైద్య సదుపాయాల కొరత ఉన్న, గ్రామీణ ప్రాంతాలకు ఇది వ్యాపిస్తుందని హెచ్చరించారు.

ప్రస్తుతం చైనా ప్రజలు కొత్త సంవత్సరం వేడుకల్లో మునిగిపోయారు. దాంతో కోట్లాది మంది ప్రజలు తమ సొంత ప్రాంతాలకు వెళ్తున్నారు. కరోనాకు ముందు వరకు ఈ గ్రేట్ మైగ్రేషన్ కొనసాగింది. అయితే వైరస్ ఆంక్షల కారణంగా మూడేళ్లు ప్రజలు ఈ ప్రయాణాలకు దూరమయ్యారు. ఇటీవలహాౕచైనా ప్రభుత్వం జీరో కొవిడ్ విధానాన్ని ఎత్తివేయడంతో భారీస్థాయిలో రాకపోకలు ఉంటాయని ఇదివరకే చైనా రవాణా మంత్రిత్వ శాఖ అంచనా వేసింది.

ఆ దేశ జనాభాలో మూడో వంతుకన్నా ఎక్కువ మంది.. ఇన్ఫెక్షన్ గరిష్ఠ స్థాయికి చేరుకున్న ప్రాంతాల్లోనే ఉన్నారు. అయితే కరోనావ్యాప్తిలో తీవ్రదశ ఇంకా ముగియలేదని చైనీస్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ ప్రివెన్షన్‌లో విధులు నిర్వర్తించిన జెంగ్‌గాంగ్ వెల్లడించారు. 'వైరస్ విషయంలో ఇప్పటివరకు ప్రాధాన్యత అంతా నగరాలపైనే ఉంది. ఇప్పుడు గ్రామీణ ప్రాంతాలపైన దృష్టి సారించాల్సి ఉంది' అని సూచించారు. ఇక కొత్త సంవత్సర ప్రయాణాలపై ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరించింది. కొవిడ్ సమాచారం విషయంలో చైనా పారదర్శకంగా వ్యవహరించడం లేదనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఒకవైపు శ్మశాన వాటికల వద్ద మృతదేహాలు బారులు తీరుతున్న దృశ్యాలు వెలుగులోకి వస్తున్నప్పటికీ.. డ్రాగన్ మాత్రం గత నెల రోజులుగా స్వల్ప మరణాలను నివేదిస్తోంది.

ప్రారంభం రోజు ప్రత్యేక వేళల్లో నడవనున్న వందేభారత్ రైలు

హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ఆదివారం ప్రారంభం కానుంది. కేంద్ర ప్రభుత్వం సంక్రాంతి కానుకగా అందిస్తున్న ఈ రైలును దిల్లీ నుంచి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వర్చువల్‌గా జెండా ఊపి ప్రారంభించనున్నారు. ప్రారంభం రోజు వందే భారత్ రైలు ప్రత్యేక వేళల్లో నడవనున్నట్టు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఆదివారం ఉదయం 10.30 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయలుదేరిన వందే భారత్ రైలు చర్లపల్లి, భువనగిరి, జనగామ, ఖాజీపేట్, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, కొండపల్లి, విజయవాడ, నూజివీడు, ఏలూరు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, రాజమండ్రి, ద్వారపూడి, సామర్లకోట, తుని, అనకాపల్లి, దువ్వాడ స్టేషన్లలో ఆగుతుందని తెలిపారు. అదే రోజు రాత్రి 8.45 గంటలకు విశాఖ రైల్వే స్టేషన్‌కు చేరుకుంటుందని పేర్కొన్నారు.

ప్రజాస్వామ్య పరిహాస క్రీడ

కింద పడ్డా పైచేయి నాదే అనడమంటే ఇదే. బ్రెజిల్‌లో ఎన్నికల తుది ఫలితాలొచ్చి రెండున్నర నెలలైనా వాటిలో మతలబు ఉందంటున్న తాజా మాజీ దేశాధ్యక్షుడు జైర్ బోల్సనారో మాటలు, ఆయన మద్దతుదారుల చేష్టలు అచ్చంగా అలాగే ఉన్నాయి. ఆ దేశ రాజధాని బ్రసీలియాలోనే సైనిక శిబిరాల సమీపంలో మకాం వేసిన బోల్సనారో భక్తులు సైనిక జోక్యంతోనైనా కొత్త దేశాధ్యక్షుడైన వామపక్ష లూలాను పదవి నుంచి తప్పించాలని పట్టుబట్టడం విడ్డూరం. పది వారాలైనా ఫలితం లేక వందల మంది జనవరి 8వ తేదీ ఆదివారం విధ్వంసానికి దిగిన దృశ్యాలు నివ్వెరపరుస్తున్నాయి.

ఎన్నికల ప్రక్రియపై బురద జల్లి, ప్రజాస్వామ్యానికి పాతర వేసే ప్రయత్నాలు ఆందోళనకరం. సరిగ్గా రెండేళ్ళ క్రితం అధ్యక్ష ఎన్నికల అనంతరం అమెరికాలో జరిగిన పరిణామాలను బ్రెజిల్‌లోని తాజా దాడులు గుర్తుచేస్తున్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ ఓటమి పాలైనప్పుడు 2021 జనవరి 6న ఆయన మద్దతుదారులు ఇలాగే వ్యవహరించారు. వాషింగ్టన్‌లోని ఆ దేశ పార్లమెంట్ భవనంపై వారు దాడికి దిగితే, తాజాగా బ్రెజిల్‌లో బోల్సనారో సమర్థకులు అధ్యక్ష భవనం, పార్ల మెంట్ భవనం, సుప్రీమ్ కోర్ట్‌లలో చొరబడి, విధ్వంసం సృష్టించారు. ఓటమి పాలయ్యాక జనంలోకి రాకుండా కాలక్షేపం చేస్తున్న బోల్సనారో జనవరి 1న లూలా పదవీ ప్రమాణానికి రెండు రోజుల ముందే అమెరికాకు చెక్కేశారు. కొత్త దేశాధ్యక్షుడికి దండాన్ని అందించే సంప్రదాయాన్నైనా పాటించక ముఖం చాటేయడం ఆయన మనోభావాలకీ, వాస్తవ నిరాకరణ దృక్పథానికీ అద్దం.

గత అక్టోబర్ 30న ముగిసిన బ్రెజిల్ ఎన్నికల్లో అతివాద ఛాందస నాయకుడు, అప్పటి దేశాధ్య క్షుడు బోల్సనారో స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యారు. దేశానికి మరోసారి ఘనకీర్తి కట్టబెడతానని ఎన్నికల వేళ వాగ్దానం చేసిన ఆయన ఓ పట్టాన ఓటమిని జీర్ణించుకోలేకపోతున్నారు. ఆ మాటకొస్తే ఎన్నికల్లో ఓటమికి చాలాకాలం ముందు నుంచే ఆయన ఓ పల్లవి అందుకున్నారు. తానంటూ తిరిగి ఎన్నిక కాకపోతే, అది ఎన్నికల్లో మోసం వల్లేనని పాట పాడసాగారు. ప్రజాతీర్పు ప్రతికూలంగా వచ్చాకా ఆ మాటే ప్రచారంలో పెడుతున్నారు. ఆయన సమర్థకుల్లో నల్లవాళ్ళు, తెల్లవాళ్ళు – ధని కులు, పేదలు –యువకులు, వృద్ధులు... ఇలా అందరినీ కలిపిన సూత్రం – కమ్యూని జమ్‌పై విద్వేషం. అంతా కలసి పార్లమెంటరీ చిహ్నాలపై దాడి చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధం.

ఈ ఘర్షణల్లో తన ప్రమేయం లేదని బోల్సనారో చేతులు దులుపుకొంటున్నారు. కానీ, ప్రాసంగిక సాక్ష్యాధారాలు విరుద్ధంగా ఉన్నాయి. రాజకీయ ప్రత్యర్థులను 'దొంగలు'గా పేర్కొంటూ, తాను ఓడిపోతే హింస తప్పదని ఎన్నికలప్పుడే ఆయన సెలవిచ్చారు. ఫలితాలు ప్రకటించిన నాటి నుంచి నేటికీ సాగుతున్న ఆయన సమర్థకుల నిరసనలు, విధ్వంసాలు అందుకు ఆచరణరూపమే. వాట్సప్, టెలిగ్రామ్ ద్వారా అనేక రోజుల క్రితమే ఈ దాడులకు వ్యూహం, నిర్వహణ జరిగిందట. బ్రెజిల్‌లోని వివిధ రాష్ట్రాల నుంచి పదులకొద్దీ బస్సుల్లో వచ్చి, విధ్వంసం రేపిన వ్యక్తుల వెనుక బోల్సనారో పాలనలో యథేచ్ఛగా సాగిన పర్యావరణ విధ్వంసక వర్గాల డబ్బు ఉందనీ వినిపిస్తోంది. ప్రజా స్వామ్య పాలనను అడ్డుకోవాలనే ఈ తెర వెనుక వ్యక్తుల వ్యవహారం మరింత ఆందోళనకరం.

– రెండుసార్లు అధ్యక్షుడిగా పనిచేసి, 2.5 కోట్ల మందిని దారిద్ర్యం నుంచి విముక్తి కల్పించిన చరిత్ర లూలాది. కమ్యూనిజాన్ని బూచిగా చూపి, అవినీతి ముద్ర వేసి ఓటర్ల దృష్టి మరల్చి, పబ్బం గడుపుకోవాలన్న బోల్సనారో పాచిక తాజా ఎన్నికల్లో పారలేదు. అదీ స్వయంకృతమే. దేశంలో 7 లక్షల పైగా మరణాలతో కరోనా కట్టడిలో వైఫల్యం, అమెజాన్ అడవుల నరికివేత, కునారిల్లిన ఆర్థిక వ్యవస్థ వగైరా ఆయనకు శాపాలయ్యాయి. అయితే, వర్గాలుగా చీలిన సమాజంలో లక్షలాది ప్రజల్లో ఎన్నికల ఫలితాలపై అపనమ్మకం, లూలా అన్నా, వామపక్షమన్నా లేనిపోని భయం కలిగించడంలో బోల్సనారో కొంత విజయవంతమైనట్టే ఉన్నారు. ఇప్పుడదే దేశానికి పెనుశాపం. తాజా విధ్వంసాలను ఆ కోణంలోనూ చూడాలి. బాధ్యులను గుర్తించి, దురంతాలను ఉక్కుపాదంతో అణచాలి.

1980లలో నిరంకుశత్వం నుంచి బ్రెజిల్ బయటపడినా, బోల్సనారోకు సైనిక నియంతృత్వం పైనే మక్కువ. ప్రజాస్వామ్య సంస్థల పట్ల గౌరవం లేని ఆయన అధికారంలో ఉన్నప్పుడు తీవ్ర మితవాదులతో, సంపన్న వర్గాలతో అంటకాగారు. ఆ ప్రయోజనాలకు లూలా అడ్డు అన్నదే ఆయన కడుపు మంట. ఈ సవాలును కొత్త అధ్యక్షుడు ఎంత సమర్థంగా ఎదుర్కొంటారో చూడాలి. ఫాసిస్టు ధోరణులకు అడ్డుకట్ట వేసి, ప్రజాస్వామ్య వ్యవస్థలపై ప్రజల్లో నమ్మకం, గౌరవం కలిగించడం తక్షణ లక్ష్యం. ట్రంప్ ప్రవర్తన నుంచి ప్రేరణ పొందిన బోల్సనారో ఇకనైనా మూర?త్వం వీడాలి. ఓటమిని హుందాగా అంగీకరించాలి. రాజ్యాంగానికి కట్టుబడేలా తన మద్దతుదారులకు నచ్చజెప్పాలి.హొ

ఆగని ఈ ఎన్నికల సంక్షోభం నుంచి ఎంత తొందరగా బయటపడితే 21.5 కోట్ల బ్రెజిలియన్లకూ అంత మంచిది. 'బ్రిక్స్' గ్రూపులో సభ్యదేశంగా, ద్వైపాక్షికంగా బ్రెజిల్‌తో భారత్‌కు సత్సంబంధాలు న్నాయి. బోల్సనారోను గతంలో మిత్రుడిగా భావించిన ప్రధాని మోదీ సైతం ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారిన తాజా ఘటనల్ని ఖండించారు. ప్రపంచంలోని మిగతా ప్రజాస్వామ్యాలూ ముందుకొచ్చి, మితవాద విద్రోహులకు ఊతమివ్వబోమని తెలిసేలా చేయాలి. ప్రజాస్వామ్య సుస్థిరతకు భంగం కలిగే ఏ పరిణామం వాంఛనీయం కాదు. ఎందుకంటే, బ్రెజిల్ హింసాత్మక గతాన్ని విస్మరించలేం. నియంతృత్వాలకూ, నిరంకుశత్వానికీ పేరుబడ్డ దక్షిణ అమెరికాలో కేవలం కొన్ని పదుల వసంతాల ఈ యువ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆ దేశ ప్రజలు, పార్టీలదే!

నగరాన్ని అభివృద్ధి పరస్తున్న ఘనత వై.సి.పి ప్రభుత్వందే

- 35 వ డివిజన్ లో పలు అభివృద్ధికి పనులకు శంకుస్థాపన చేసిన పశ్చిమ నియోజక వర్గ శాసన సభ్యులు వెల్లంపల్లి శ్రీనివాసరావు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

(విన్యూస్, విజయవాడ): ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు నగర అభివృద్ధి లక్ష్యంగా మెరుగు పరస్తూ పలు కార్యక్రమాలకు శంఖుస్థాపనలు చేసి వాటిని అందుబాటులోనికి తీసుకురావటం జరుగుతుందని శాసన సభ్యులు వెల్లంపల్లి శ్రీనివాసరావు అన్నారు.

శుక్రవారం పశ్చిమ నియోజక వర్గ సర్కిల్–1 పరిధిలోని 35 వ డివిజన్ లో ఏలూరు లాకులు నుండి మీసాల రాజారావు బ్రిడ్జి వరకు రూ. 125.00 లక్షలతో 15 వ ఆర్థిక సంఘం (ఎయిర్ పొల్యూషన్) నిధులతో ఏలూరు కాలవ గట్టును గ్రీనరితో అభివృద్ధి చేయుటకు పశ్చిమ నియోజక వర్గ శాసన సభ్యులు వెల్లంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌లచే శంఖుస్థాపన కార్యక్రమము ఏర్పాటు చేసారు.

పశ్చిమ నియోజక వర్గ శాసన సభ్యులు వెల్లంపల్లి శ్రీనివాసరావు గత మూడున్నర సంవత్సరాలుగా నియోజకవర్గ పరిధిలో అనేక అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నవని, ప్రజలకు మెరుగైన సౌకర్యలు కల్పించుటలో నగరపాలక సంస్థ అనేక కోట్ల వ్యయంతో అభివృద్ధి కార్యక్రమములకు శంకుస్థాపనలు చేసి వాటిని ఆ దశ లోనే వదిలి వేయకుండా పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవటం జరుగుతుందని అన్నారు.

అదే విధంగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని ఎన్నడు లేని అభివృద్ధి పనులు మా ప్రభుత్వం చేపట్టినట్లు సుదీర్ఘకాలం లో ప్రాధమిక ఆరోగ్య కేంద్రలు, కచ్చా రోడ్లతో మరియు 24 గంటలు నీటి సరఫరా కొత్తగా అభివృద్ధి చెందుతున్న అనేక కాలనీలు సైతం నేడు అభివృద్ధి పరచి ఇంకను జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తిఅయిటట్లు చర్యలు తీసుకోవటం జరుగుతుందని అన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించుటలో నగరపాలక సంస్థ అనేక కోట్ల వ్యయంతో అభివృద్ధి కార్యక్రమములకు శంకుస్థాపనలు చేయుట జరిగిందని నిరంతరం అన్ని నియోజక వర్గములలో అభివృద్ధిని పర్యవేక్షిస్తూ ముందుకు తీసుకువెళ్లటం అభినందనీయమని అన్నారు. నగర ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించుటతో పాటుగా చిన్న పిల్లలను ఆకర్షించే పార్క్ లను ఆధునీకరించుట జరుగుతుందని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా అన్ని ప్రాంతాలు అభివృద్ధి చేయాలన్నదే మా ప్రభుత్వం ఉద్దేశం అని అన్నారు.

ఈ సందర్భంలో కమీషనర్ మాట్లాడుతూ 35 వ డివిజన్ లో సి.సి.రోడ్లు, కమ్యూనిటి హాల్స్ మరియు మిగిలిపోయిన వర్క్స్, భూగర్భ డ్రైనేజి, మంచినీటి సరఫరా పైప్‌లైన్స్, సైడ్ లైటింగ్ వర్క్స్ మరియు పచ్చదనంతో పాటుగా ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించాలనే లక్ష్యంగా పార్క్ ను అభివృద్ధి చేసి పున: ప్రారంభం చేపట్టిన్నట్లు కమిషనర్ తెలిపారు. ఏలూరు లాకులు నుండి మీసాల రాజారావు బ్రిడ్జి వరకు ఏలూరు కాలవ గట్టును గ్రీనరితో అభివృద్ధి చేయుటకు రూ. 125.00 లక్షల 15 వ ఆర్థిక సంఘం (ఎయిర్ పొల్యూషన్) నిధులతో చేయడమైనది. అదే విధంగా ప్రజలు కూడా నగరపాలక సంస్థ వారికి సహకరించి మీయొక్క వంతుగా పార్కులలో ఏర్పాటు చేసిన మొక్కలు, పూల కుండీలు గాని ఇతర వస్తువులను జాగ్రత్తగా చూసుకోవాలని డివిజన్లలో ఎటువంటి ఇబ్బందులు గాని సమస్యలు ఉంటే నగరపాలక సంస్థ వారికి తెలియజేయలసిందిగా కోరారు.

కార్యక్రమములో స్థానిక కార్పొరేటర్ బాలసాని మణిమ్మ, అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి సత్యవతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సత్యనారాయణ రావు, ఏ.ఎస్.ఎన్ ప్రసాద్, మరియు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

వెర్రి చేష్టలొద్దు'.. వీడియోకాల్‌లో మంత్రిని మందలించిన పుతిన్..

దిల్లీ : రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ దేశ డిప్యూటీ ప్రధాన మంత్రిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక దశలో సహనం కోల్పోయి మాట్లాడారు. అసలేం జరిగిందంటే.. ఇటీవల క్రెమ్లిన్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రష్యాలోని సీనియర్ అధికారులు మంత్రులు పాల్గొన్నారు. దీనిలో ఉపప్రధాని, పరిశ్రమల శాఖ మంత్రి డెనిస్ మంటురోవ్ కూడా పాల్గొన్నారు. రష్యా రక్షణ పరికరాల సరఫరాను ఆయనే పర్యవేక్షిస్తున్నారు. ఈ నేపథ్యంలో అతడి పనితీరు మరీ నిదానంగా ఉందని పుతిన్ విమర్శించారు. ఈ విషయాలన్నీ క్రెమ్లిన్ పబ్లిష్ చేసిన ట్రాన్స్‌స్క్రిప్ట్‌లో ఉన్నాయి.

క్రెమ్లిన్‌లో వీడియో కాన్ఫరెన్స్ మొదలైన తర్వాత డెనిస్ మాట్లాడుతూ.. సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో హెలికాప్టర్ల ఇంజిన్ల తయారీ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. అదే సమయంలో పుతిన్ కలుగజేసుకొని.. "అందుకు చాలా సమయం ఉంది.. నేను అడిగేది ఈ పని ఎందుకు చేయలేదని..?" అంటూ గట్టిగా ప్రశ్నించారు.



గతంలో రష్యా ఎయిర్‌లైన్స్ సంస్థ ఏరోఫ్లోట్‌కు పౌర, సైనిక విమానాలు లీజుకు తీసుకొనేందుకు 2.12 బిలియన్ డాలర్లు డెనిస్ ఆధీనంలోని శాఖ నుంచి కేటాయించాల్సి ఉంది. కానీ, అది జరగలేదు. దీనిపై పుతిన్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. "అక్కడ ఏ కాంట్రాక్ట్‌పై సంతకాలు పూర్తికాలేదని నాకు తెలుసు. డైరెక్టర్లు నాకు చెప్పారు. నువ్వేమనుకొంటున్నావు. వెర్రిచేష్టలు చేస్తున్నావా..? కాంట్రాక్టుపై ఎప్పుడు సంతకాలు పూర్తవుతాయి. 700 విమానాలు, హెలికాప్టర్లు రక్షణశాఖతో కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నది సుస్పష్టం. సైనిక విభాగం ఎన్ని ఆర్డర్లు ఇస్తుంది.. పౌర విభాగం ఎన్ని ఆర్డర్లు ఇస్తుంది..? చాలా సంస్థలు ఇప్పటికీ ఆర్డర్లు లేక ఖాళీగా ఉన్నాయి. ఇది అత్యవసర విషయమని అందరూ అర్థం చేసుకోవాలి. ఇవి ఎట్టి పరిస్థితుల్లో నెల రోజుల్లో పూర్తికావాలి" అని ఆదేశించారు.

ఈ విషయ తీవ్రతను తగ్గించి చూపేందుకు క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ ప్రయత్నించారు. "రోజువారీ పనిలో భాగంగానే ఇవి జరిగాయి. ఇందులో తీవ్రమైన విషయం ఏమీ లేదు" అని పేర్కొన్నారు.

23న డిప్లమో ఇన్ పార్మసీ సీట్ల కేటాయింపు : చదలవాడ నాగరాణి

- 18 నుండి 24 వరకు వారం వ్యవధిలో పూర్తి కానున్న ప్రవేశాల ప్రక్రియ

(విన్యూస్, విజయవాడ): రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్‌లు, ఫార్మసీ సంస్థలలో డిప్లొమా ఇన్ ఫార్మసీ కోర్సుల ప్రవేశాల షెడ్యూలును సాంకేతిక విద్యాశాఖ సంచాలకురాలు, ప్రవేశాల కన్వీనర్ చదలవాడ నాగరాణి విడుదల చేసారు. షెడ్యూల్ ను అనుసరించి ఈ నెల 18, 19 తేదీలలో ఆన్‌లైన్‌లో ప్రాసెసింగ్ ఫీజును చెల్లించవలసి ఉండగా, సర్టిఫికేట్ వెరిఫికేషన్ 19, 20 తేదీలలో ఉంటుంది. కళాశాలల ఎంపికను 19 నుండి 21వ తేదీ లోపు పూర్తి చేసుకోవాలని, 23వ తేదీన సీట్ల కేటాయింపు జరగనుండగా, 24వ తేదీ నుండి విద్యార్థులు తరగతులకు హాజరు కావలసి ఉంటుందని చదలవాడ వివరించారు. విద్యార్థులకు పూర్తి సమాచారం అందుబాటులో ఉండేలా సర్టిఫికేట్ వెరిఫికేషన్, ఆప్షన్ల ఎంపికకు సంబంధించిన వివరణాత్మక నోటిఫికేషన్, షెడ్యూల్, పొందుపరచవలసిన పత్రాల వివరాలను హ్ట్జూం:// ఖజూఎజూప్త్రుతీఎ.అఐఎ.అఐ వెబ్‌సైట్‌లో ఉంచామన్నారు. అభ్యర్థులు వెరిఫికేషన్ కోసం అవసరమైన సర్టిఫికెట్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.

రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణా మండలి జారీ చేసిన డిఫార్మశీ–2022 ర్యాంక్ కార్డ్, ఇంటర్మీడియట్ మార్కు లిస్టు, ఎస్ ఎస్ సి లేదా దానికి సమానమైన మార్కుల మెమో, ఆరు నుండి ఇంటర్మీడియట్ వరకు స్టడీ సర్టిఫికెట్లు, ఫీజు రీ ఎంబర్స్ నిమిత్తం అర్హత కలిగిన వారు తెలుపు రేషన్ కార్డు, 2019 జనవరి ఒకటి తరువాత జారీ చేయబడిన అదాయ ధృవీకరణ పత్రం, రిజర్వేషన్ కు అర్హత కలిగిన వారు కుల ధృవీకరణ పత్రం సిద్ధంగా ఉంచుకోవాలని నాగరాణి స్పష్టం చేసారు. దివ్యాంగులు, సాయిధ దళాల సిబ్బంది, క్రీడా కోటాకు అర్హులు, మైనారిటీలు వారి అవసరాలకు అనుగుణంగా ధృవీకరణ పత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలని స్పష్టం చేసారు.హొ

అవసరమైన బదిలీ ధృవీకరణ, వర్తిస్తే ఇడబ్ల్యుఎస్ ధృవీకరణ ఉండాలన్నారు. దివ్యాంగ, ఎన్ సిసి, క్రీడా కోటాకు అర్హులైన ప్రత్యేక కేటగిరీల వారు సర్టిఫికేట్ వెరిఫికేషన్ కోసం 19వ తేదీన విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు, ఇతర అభ్యర్థులు 19, 20 తేదీలలో విజయవాడతో సహా విశాఖపట్నం ప్రభుత్వ పాలిటెక్నిక్, కడప ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ లలోని హెల్ప్ లైన్ సెంటర్‌లలో ఉదయం 9గంటలకు సిద్దంగా ఉండాలన్నారు. 1వ ర్యాంకు నుండి చివరి ర్యాంక్ వరకు అందరికీ ఇదే వర్తిస్తుందని సాంకేతిక విద్యాశాఖ సంచాలకురాలు, ప్రవేశాల కన్వీనర్ చదలవాడ నాగరాణి వివరించారు.

తెలుగు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్

(విన్యూస్, విజయవాడ): ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారు, ప్రత్యేకించి రాష్ట్ర ప్రజానీకానికి ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ మాననీయ బిశ్వ భూషణ్ హరి చందన్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియ జేశారు. భోగి మంటలు, రంగ వల్లులు, హరి దాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గాలి పటాల సందళ్ళు, ధాన్యపు సిరులు గ్రామ సీమలకు సంక్రాంతి శోభను తీసుకువచ్చాయని గవర్నర్ పేర్కొన్నారు. సంక్రాంతి మన సంస్కృతీ, సంప్రదాయాలను ప్రతిబింబించే అచ్చ తెలుగు పండుగ అన్నారు. పండుగ శుభవేళ తెలుగు లోగిళ్లలో ఆనంద సిరులు వెల్లివిరియాలన్నారు. భోగి, మకర సంక్రాంతి, కనుమ పర్వ దినాలను ప్రతి కుటుంబం సంతోషంగా జరుపుకోవాలని. ఈ పండుగ సంబరాలు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి జీవితాల్లో పురోగతిని తీసుకురావాలని గవర్నర్ హరిచందన్ ఆకాంక్షించారు.

పారిశుధ్య కార్మికులను సన్మానించిన కలెక్టర్ డిల్లీరావు

(విన్యూస్, విజయవాడ): మీ సేవలు వెలకట్టలేనివి . మీరు లేనిదే ప్రజారోగ్యం లేదు. గ్రామాభివృద్ధిలో మీతోనే తొలి అడుగు. మిమ్మల్ని గౌరవించుకోవడం మా కర్తవ్యమంటూ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు జిల్లాకు చెందిన ఉత్తమ పారిశుధ్య కార్మికులను సన్మానించారు.

జిల్లా పంచాయితీ శాఖ ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన 16 మంది ఉత్తమ పారిశుధ్య కార్మికులను శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు ఆయన నివాస గార్డెన్ లో ఘనంగా సన్మానించి ఒక్కొక్కరికి 1000 రూపాయలు వ్యక్తిగత పారితోషికంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి చెందాలంటే తొలి అడుగు పారిశుధ్య కార్మికులతోనే పడుతుందన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణం పరిశుభ్రత పారిశుధ్య కార్మికుల సేవలతోనే సాధ్యపడుతుందన్నారు. పారిశుధ్య సేవలు అందకపోతే ప్రజలు అనారోగ్యపాలు కాకతప్పదన్నారు. ప్రభుత్వం పంచాయితీల ద్వారా గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చి దిద్దేందుకు తీసుకున్న సంకల్పంలో కీలక పాత్ర పారిశుధ్య కార్మికులదేనన్నారు. పారిశుధ్య కార్మికుడు తాను అనారోగ్యపాలు అవుతున్నప్పటికీ లెక్క చేయక విధినిర్వహణలో అంకిత భావాన్ని కనుపరుస్తారన్నారు. అటువంటి సేవలు అందిస్తున్న కార్మికులకు ఎంత చేసిన తక్కువేనన్నారు. కరోనా కష్ట కాల తరుణంలో ప్రజలు బయటకి రావటానికే భయపడే పరిస్థితులు ఒకరినొకరు కలుసుకోలేని పరిస్థితులు ఉన్నప్పటికీ ప్రాణాలను పణంగా పెట్టి ధైర్యంగా అందించిన సేవలు ప్రజల హృదయాలను హత్తుకున్నాయని కలెక్టర్ ఢిల్లీరావు కొనియాడారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఒక్కొక్క పారిశుధ్య కార్మికునికి అరిసెలు, చెక్కలు యాపిల్, కమల పండ్లు, సబ్బులు , కొబ్బరినూనె, పౌడర్ , గ్లౌజులు , టవల్స్ తో కూడిన కిట్టుతో పాటు 1000 రూపాయల వ్యక్తిగత నగదు పారితోషికాన్నిఅందజేశారు. పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా పంచాయితీ అధికారిణి జె. సునీతకు సూచించారు.

జిల్లా కలెక్టర్ నుండి సన్మానం అందుకున్న ఉత్తమ పారిశుధ్య కార్మికులు :

పి. సుధాకర్ (ఎ కొండూరు), బి. జ్యోతి (చందర్లపాడు) ఎన్. అయ్యప్ప (వెలగలేరు), ఎం. సోమయ్య (గంపలగూడెం), ఎం. వాణి (గుంటుపల్లి), ఎ లోకయ్య (గొలుసుపాడు) , సిహెచ్ ఎస్తేరమ్మ (కంచికచర్ల) , ఎం మహేశ్వరీ (మైలవరం), జె బి. నారాయణ (హైతవరం), ఏం. రాఘవులు (పెనుగంచిప్రోలు), సిహెచ్. భాస్కరారావు (రెడ్డిగూడెం), జి. ప్రసాద్ (లక్ష్మిపురం), ఎం. రంజిత్ కుమార్ (వత్సవాయి) , ఎ. శ్రీనివాసరావు (వీరులపాడు), కె. సుగుణ (గొల్లపూడి) , టి. జమలయ్య (విస్సన్నపేట) లను జిల్లా కలెక్టర్ దుస్సాలువ తో ఘనంగా సన్మానించారు.

పార్టీలు, కులాలు, ప్రాంతాలకు అతీతంగా రాష్ట్రాన్ని కాపాడుకోవాలి: చంద్రబాబు

చంద్రగిరి: రాష్ట్రాన్ని కాపాడుకోవటానికి పార్టీలు, కులాలు, ప్రాంతాలకు అతీతంగా కలిసికట్టుగా కృషి చేయాలని తెదేపా అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. సంక్రాంతి పండుగ జరుపుకొనేందుకు స్వగ్రామం నారావారిపల్లె వచ్చిన ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. రాష్ట్రంలో విధ్వంస పాలన కొనసాగుతోందన్న ఆయన.. ప్రతిపక్షాలను అణగదొక్కేందుకే చీకటి జీవోలు తెస్తున్నారని మండిపడ్డారు. సంస్కరణల ఫలాలు అందుకునే లోగా వైకాపా ప్రభుత్వం వచ్చి చెడగొట్టిందన్నారు.

ఈ సంక్రాంతి భవిష్యత్తు మీద భరోసా కోసం పోరాడే శక్తినిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్ఆర్ఐలు స్వగ్రామాలకు చేరుకుంటే సంక్రాంతికి కళ వస్తుందన్నారు. నూతన ఉత్సాహం కోసం ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగాలన్నారు. “తెలుగు జాతికి నేను ఇచ్చిన ఆయుధం ఐటీ. ఈ ప్రభుత్వానికి అభివృద్ధి చేయాలనే ధ్యాస లేకపోగా.. బ్రాండ్ డ్యామేజ్ ఇమేజ్ సొంతం చేసుకుంది. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తేనే ప్రజలు గుర్తిస్తారు. పవన్ కల్యాణ్ మీటింగ్ పెడితే తిడతారు. నేను మీటింగ్ పెడితే అక్కడ కుట్ర చేసి మనుషులను చంపి జీవోలు తీసుకొస్తారు. నా లెక్క ప్రకారం రాజకీయాలకు అర్హతలేని వ్యక్తులు వైకాపా నాయకులు. ప్రజాస్వామ్యంలో సేవా భావంతో పనిచేసే వ్యవస్థ రాజకీయం. ఈ వ్యవస్థలో రౌడీయిజం, గూండాయిజం, హత్యలు, కుట్రలు, కుతంత్రాలకు తావు లేదు. తప్పులు చేస్తూ ఆ తప్పులను కూడా పోలీసుల ద్వారా కప్పి పుచ్చుకోవాలని చూస్తున్నారు” అని చంద్రబాబు మండిపడ్డారు. మూడేళ్ల తర్వాత సంక్రాంతి పండుగకు నారావారి పల్లెకు విచ్చేసిన చంద్రబాబును అభిమానులు, నాయకులు, కార్యకర్తలు కలుసుకున్నారు.

బాలయ్యకు ఘన స్వాగతం..

సంక్రాంతి సంబరాల్లో పాల్గొనేందుకు నందమూరి బాలకృష్ణ కుటుంబ సభ్యులు నారావారిపల్లెకు చేరుకున్నారు. చంద్రబాబు కుటుంబంతో కలిసి వేడుకల్లో పాల్గొనున్నారు. తెలుగుదేశం నేత పులివర్తి నాని ఆధ్వర్యంలో బాలయ్యకు అభిమానులు ఘన స్వాగతం పలికారు.

పెనమలూరు ఎమ్మెల్యే కేపీ సారథికి పితృవియోగం -మచిలీపట్నం మాజీ పార్లమెంట్ సభ్యులు కేపీ రెడ్డయ్య మృతి: సీఎం జగన్ నివాళి

(వి న్యూస్ విజయవాడ): మచిలీపట్నం మాజీ ఎంపీ, ఉయ్యూరు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ ప్రస్తుత పెనమలూరు శాసనసభ్యులు కొలుసు పార్ధసారధి తండ్రి కొలుసు పెద రెడ్డయ్య యాదవ్ శుక్రవారం అనారోగ్యంతో కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. దీంతో కొలుసు కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం కలిగిన కేపీ రెడ్డయ్య వారసుడిగా పార్ధసారధి రాజకీయాల్లో ఉన్నారు. కృష్ణాజిల్లా కారకంపాడులో జన్మించిన కేపీ రెడ్డయ్య యాదవ్ రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగారు. తొలుత ఉయ్యూరు నియోజవర్గం నుంచి 1983లో ఎమ్మెల్యేగా ఎన్నికైన కేపీ రెడ్డయ్య అనంతరం పలు అసెంబ్లీ కమిటీల్లో సభ్యుడిగా పనిచేశారు. అనంతరం 1991లో టీడీపీ టికెట్ పైనే బందరు పార్లమెంటు స్థానం నుంచి తొలిసారి ఎంపీగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత కాంగ్రెస్ లో చేరి పీసీసీ కార్యదర్శిగా కూడా పనిచేశారు. 1985 నుంచి 91 వరకు అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షుడిగా కూడా కేపీ రెడ్డయ్య పనిచేశారు. ఆయన వారసుడిగా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన పెనమలూరు ఎమ్మెల్యే పార్ధసారధి మంత్రిగా కూడా పనిచేశారు. ఇప్పుడు పెనమలూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న కేపీ రెడ్డయ్య కొంతకాలంగా విజయవాడలోని ఇంటికే పరిమితం అవుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన ఆరోగ్యం విషమించడంతో శుక్రవారం కన్నుమూశారు. కేపీ రెడ్డయ్య మృతికి పలువురు సంతాపం తెలిపారు. సీఎం జగన్ తో పాటు మంత్రులు కారుమూరి నాగేశ్వరరావు, జోగి రమేష్, పలువురు వైసీపీ ఎమ్మెల్యేలు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. స్వగ్రామం మొవ్వ మండలం కారకంపాడులో అంత్యక్రియలు జరుపుతామని కుటుంబ సభ్యులు తెలిపారు.

“డయల్ యువర్ పోలీస్ కమీషనర్” కార్యక్రమమునకు “11” ఫిర్యాదులు

(విన్యూస్, విజయవాడ): ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రతి శుక్రవారం జరిగే డయల్ యువర్ పోలీస్ కమీషనర్ కార్యక్రమంను ఎన్.టి.ఆర్. జిల్లా లిపోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించారు.

ఇందుకోసం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కేటాయించిన 0866-2490613 అనే నెంబర్ కు ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ కమీషనర్ గారికి తెలియ జేయడం జరిగింది. లివీటిలో ట్రాఫిక్ సమస్యల గురించి, అసాంఘిక శక్తుల గురించి, కుటుంబ కలహాలుగురించి, ఆర్థిక నేరాలు గురించి, స్థలం తగాదాల గురించి మొదలుగునవి మొత్తం 11 కాల్స్ చేయగా పోలీస్ కమీషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ యస్.హెచ్.ఓ.లతో మరియు ట్రాఫిక్ అధికారులతో మాట్లాడి ఆయా సమస్యలు చట్టపరిధిలో పరిష్కరించే దిశగా ఆదేశాలు జారి చేసారు.

డయల్ యువర్ పోలీస్ కమిషనర్ కార్యక్రమం ద్వారా నేరుగా ప్రజలతో మాట్లాడి వారి సమస్యలకు సత్వర పరిష్కారం చేయుటకు మరియు పోలిసుల పట్ల విశ్వాసాన్ని కల్పించుటకు ఈ కార్యక్రమం దోహద పడుతుందని తెలియజేసారు.

“జగనన్న తోడు” మాటలు ఎక్కువ, లబ్ధి తక్కువ : సి.హెచ్.బాబూరావు

(విన్యూస్, విజయవాడ): 5 శాతం మంది చిరు వ్యాపారులు కూడా రుణాలు అందలేదు. రాష్ట్రంలో మున్సిపాలిటీలు ఆశీళ్లు, పోలీసుల ఫైన్లతో వీధి వ్యాపారులపై వందలాది కోట్ల రూపాయల భారం పడుతుంది. హాకర్ల దరిచేరని కేంద్ర ప్రభుత్వ ముద్ర రుణాలు అందించారు. వైయస్సార్ పార్టీ ప్రజాప్రతినిధుల అవినీతివీధి వ్యాపారులను వదలడం లేదు. చిరు వ్యాపారులందరికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని లేని ఎడల ఉద్యమం తప్పదని ఆంధ్రప్రదేశ్ పట్టణ పౌర సమాఖ్య కన్వీనగర్ సిహెచ్ బాబురావు హెచ్చరించారు.

నేడు విజయవాడ గవర్నర్ పేట తదితర ప్రాంతాలలో పట్టణ పౌర సమాఖ్య, సిఐటియు నేతలు రోడ్లపై వ్యాపారం చేసుకుని జీవిస్తున్న చిరు వ్యాపారులు కలుసుకొని జగనన్న తోడు పథకం అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వీధి వ్యాపారుల బాగోగులు తెలుసుకున్నారు. సచివాలయానికి వెళ్లి జగనన్న తోడు అమలుపై అధికారులతో చర్చించారు. వీధి వ్యాపారుల ఐక్యమై ఉద్యమానికి సిద్ధం కావాలని తెలియజేశారు.

పరిశీలనలో వెల్లడైన అంశాలు

విజయవాడ గవర్నర్ పేట లో సుమారు 3000 మంది చిరు వ్యాపారులు రోడ్లపై వ్యాపారం చేసుకుని బతుకుతుండగా వారిలో 25 మందికి మాత్రమే జగనన్న తోడు పథకంలో రుణం మంజూరు అయ్యింది. ఒక్క శాతం మంది కూడా ఈ లబ్ధి చేకూరలేదు. గత మూడు సంవత్సరాలలో ఒక్కసారి కూడా రుణం ఇవ్వలేదు.

దరఖాస్తులు చేసుకున్నా కనీసం గుర్తింపు కార్డు కూడా అందించలేదు. కొద్దిమందికి ఒక సంవత్సరం రుణం మంజూరైనా, తదుపరి సంవత్సరాల్లో రుణాలు విడుదల కాలేదు. వడ్డీతో సహా రుణాలు చెల్లించినా వడ్డీ మాఫీ కాలేదు. కుంటి సాకులతో వితంతు, వికలాంగుల పెన్షన్లు ఇతర పథకాలు రద్దు చేశారు. పెద్ద నోట్ల రద్దు, జిఎస్టి, తదుపరి కరోనా, నేడు ఆర్థిక మాంద్యంతో వ్యాపారాలన్నీ దెబ్బతిన్నాయి. పండుగ సీజన్ వచ్చినా గతంతో పోలిస్తే సగం కూడా వ్యాపారాలు లేవు. పెట్టుబడులు పెరిగాయి, ఆదాయం తగ్గింది. బడా కార్పొరేట్ కంపెనీలు రిటైల్ మార్కెట్లో ప్రవేశించడంతో చిరు వ్యాపారులు దెబ్బతింటున్నారు. మహాత్మ గాంధీ రోడ్ (బందర్ రోడ్) తదితర ప్రాంతాల్లో చిరు వ్యాపారులను వెళ్లగొట్టారు.

రాష్ట్రంలోని పలు నగరాలు, పట్టణాల్లో మున్సిపాలిటీలు ప్రతిరోజు 10 నుండి 20 రూపాయల వరకు ఆసీళ్లు పేరుతో చిరు వ్యాపారు నుండి ఫీజులు వసూలు చేస్తున్నారు. విజయవాడలో వేసవిలో పళ్ళ వ్యాపారుల నుండి కాంట్రాక్టర్లు దౌర్జన్యంగా ఫీజు వసూలు చేస్తున్నారు. పోలీసులు వివిధ పట్టణాల్లో నెలవారి కేసులు రాసి ఫైన్లు విధిస్తున్నారు.

పలుసార్లు వందలాది రూపాయలు ఖర్చుపెట్టి దరఖాస్తులు పెట్టుకున్నా, గుర్తింపు కార్డులు కానీ, రుణాలు కానీ మంజూరు కావడం లేదు. ఒకరికే మూడు సంవత్సరాలు రుణం ఇచ్చి, దానినే ముగ్గురికి ఇచ్చినట్లు, రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షల మందికి లబ్ధి చేకూర్చామని ప్రకటించడం సరికాదు. హాప్రతి ఆరు నెలలకు ఒకసారి వడ్డీ మాఫీ చేస్తున్నామని, తిరిగి చెల్లిస్తున్నామని ప్రభుత్వం చేసిన ప్రకటన ఆచరణలో అమలు చేయడం లేదు. చిరు వ్యాపారులకే కాకుండా చేతివృత్తుల వారికి, హస్త కళాకారులకి కూడా రుణాలు ఇస్తున్నామని చేసిన ప్రకటన అమలుకు నోచుకోవటం లేదు.

ఈ సందర్భంగా బాబురావు, సీఐటీయూ నేత దుర్గారావు మాట్లాడుతూ పేదల ప్రతినిధిని అని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి చిరు వ్యాపారుల నోట్లో మట్టి కొడుతున్నారు. జగనన్న తోడు ప్రచార ఆర్భాటం ఎక్కువ, వీధి వ్యాపారులకు జరిగిన ప్రయోజనం అతి తక్కువ. మంజూరైన కొద్దిపాటి రుణాలు సైతం నిజమైన వీధి వ్యాపారులకు అందటం లేదు. అధికారపార్టీ అనుచరులకు మాత్రమే లబ్ధి చేకూరుతున్నదన్నారు. మూడేళ్ల నుంచి ఊరించడమే తప్ప మేలు చేసింది లేదు. 15 కోట్ల రూపాయలు వడ్డీ మాఫీ చేసి, ప్రచారానికి పదుల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం ఆక్షేపనీయమన్నారు. కనీసం ఈ ప్రభుత్వం గుర్తింపు కార్డులు కూడా ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. చిరు వ్యాపారులకు సహాయం చేయకపోగా, వారిని వదిలిపెట్టకుండా ప్రభుత్వ శాఖలు దౌర్జన్యంగా ఫీజులు, పెనాల్టీలు వసూలు చేస్తున్నారు. రోడ్లపై వ్యాపారం చేసుకునే బతికే నిరుపేదలపై ఒక్కొక్కరి పై ఆశీళ్లు, పోలీసుల ఫైన్ ల పేరుతో నెలకు 500 నుండి 1000 రూపాయల వరకు భారం వేస్తున్నారు. సంవత్సరానికి 5 వేల నుండి పదివేల రూపాయలు వరకు భారం పడుతున్నదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వందలాది కోట్ల రూపాయలు రకరకాల పేర్లతో పీడించి మరీ మున్సిపాలిటీలు, పోలీస్ శాఖలు వసూలు చేయడం సిగ్గుచేటన్నారు. కేంద్ర ప్రభుత్వం ముద్ర రుణాలని హడావిడే తప్ప ఒరిగింది శూన్యమన్నారు. కార్పొరేట్ సంస్థలకు విరివిగా రుణాలు ఇచ్చే బ్యాంకులు, చిరు వ్యాపారులకు రుణాలు ఇవ్వటానికి ముందుకు రావడం లేదు. కేంద్ర ప్రభుత్వం రిటైల్ మార్కెట్లోకి బడా కార్పొరేట్ కంపెనీలకు అనుమతి ఇవ్వడంతో చిరు వ్యాపారంలో నాశనం అవుతున్నారు. అదాని తదితర కార్పొరేట్ కంపెనీలకు కారు చౌకగా వందల ఎకరాలను కట్టబెడుతున్న ప్రభుత్వం చిరు వ్యాపారులను రోడ్లపై కూడా వ్యాపారం చేసుకొనివ్వకుండా వేధించటం, కొన్ని ప్రాంతాలలో వెళ్ళగొట్టడం అమానుషమన్నారు. విజయవాడలో నైట్ ఫుడ్ కోర్ట్ లు, రైతు బజార్లలో చిరు వ్యాపారుల నుండి అధికార పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు లక్షలాది రూపాయలు అక్రమంగా వసూలు చేసినట్లు బహిరంగంగా ఆరోపణలు వచ్చాయి.

హ్యాకర్ల సంక్షేమానికై కోర్టు తీర్పులు, ప్రభుత్వ విధానాలు, జీవోలు ఉన్న వీధి వ్యాపారులకు రక్షణ కరువైందన్నారు. చట్టబద్ధంగా మున్సిపాలిటీలో ఏర్పాటు చేయవలసిన వీధి విక్రేతల కమిటీలను ఏర్పాటు చేయడం లేదు. లక్షల కోట్ల రూపాయలు నవరత్నాల పేరుతో పేదలకు లబ్ధి చేకూర్చుతున్నామని ఆర్భాటంగా చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం వీధి వ్యాపారులకు సబ్సిడీతో ఉన్న ఆర్థిక సహాయం ఎందుకు అందించడం లేదు ?

బ్యాంకులు కొద్దిపాటి ఇచ్చే రుణాలను సైతం ప్రభుత్వం తమ గొప్పగా చెప్పుకుంటూ ప్రచారం చేసుకోవడం హాస్యాస్పదమన్నారు. ప్రభుత్వం ప్రకటించినట్లుగా మూడేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న తోడు కింద ఖర్చు పెట్టింది 65 కోట్లు మాత్రమే, అది సక్రమంగా అసలైన చిరు వ్యాపారులకు అందలేదు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో చిరు వ్యాపారులకు సహాయం చేయాలి. సచివాలయాల పరిధిలో సర్వే చేసి ప్రభుత్వమే గుర్తింపు కార్డులు చట్ట ప్రకారం ఇవ్వాలి. రుణాలు కాకుండా సబ్సిడీతో కూడిన సహాయం అందించాలి. ఇప్పటికే చెల్లించిన వడ్డీ అందరికీ తిరిగి ఇవ్వాలి.

రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలు వసూలు చేసే ఆసీళ్ల వసూళ్లను నిలిపివేయాలి, పోలీసుల ఫైన్లు ఆపాలి. వేధింపులు ఆపాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వీధి విక్రేతల హక్కులను గుర్తించాలి. మౌలిక సదుపాయాలు కల్పించాలి. లేనియెడల వీధి వ్యాపారులందరినీ సంఘటిత పరుస్తాం. ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తాం. ఉద్యమం సాగిస్తాం.

నేడు జరిగిన ఈ కార్యక్రమంలో బాబూరావు, దుర్గారావుతో పాటు సిఐటియు, హాకర్స్ యూనియన్ నేతలు వై సుబ్బారావు, మురళి, భూలోకం, లక్ష్మణ, వెంకటేశ్వరరెడ్డి, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారికి 11000/- ఆపరేషన్ నిమిత్తం సహాయం

(వి న్యూస్ పెడన): గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి సహాయ ఫౌండేషన్ సభ్యులు మోటేపల్లి నాగరాజు సహకారంతో 11000/- ఆపరేషన్ నిమిత్తం సహాయం అందజేశారు. కుర్మా బే శ్రీ నాగవల్లి వయస్సు 6 సంవత్సరాలు, తండ్రి పెడన కు చెందిన కాలంకారి కార్మికుడు కుర్మా నాగార్జున ఈ నెల 10తేదీన పాపాకు ఆరోగ్యం బాగోకపోతే గుంటూరు లోని హాస్పిటల్ లో చూపించారు. అక్కడ డాక్టర్ లు పాపాకు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుంది అని పేర్కొనగా వెంటనే ఆపరేషన్ చేయించాలి అని చెప్పి తిరుపతి లోని ఆసుపత్రికి రిఫర్ చేయడం జరిగింది. ఆరోగ్య శ్రీ పరిధిలో ఆపరేషన్ చేస్తామని డాక్టర్ లు చెప్పగా, ఈ శనివారం డాక్టర్ పాపకు ఆపరేషన్ చేస్తామని చెప్పారు. అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న వీరు పేద కుటుంబానికి చెందిన వారు ప్రస్తుతం తన దగ్గర ఏ మాత్రం డబ్బులు లేవని ఆపరేషన్ కి ముందు మెడిసిన్ కి అక్కడ ఖర్చులకు సహాయం చేయమని కోరాగా రూ. 11000/- సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ఎం డి . ఉస్మాన్ బాషా,17వ వార్డ్ కౌన్సిలర్ మెట్ల గోపి, ఫుడ్ కమిటీ చైర్మన్ రౌతుల ప్రసాద్, అమీన్ మాస్టారు గూడూరు కో ఆర్డినేటర్ కనపర్తి కృష్ణమూర్తి,నందం నాని,కాగిత సాంబశివరావు,మోటేపల్లి నాగరాజు,సందీప్, తదితరులు పాల్గొన్నారు.

V స్మార్ట్ యాడ్స్

Insurance
యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అన్ని రకాల వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించబడును. ఇన్సూరెన్స్ చేయించుకోదలచిన వారు సంప్రదించండి: టి.సి.ఎన్ శ్రీనివాస్.
9246761404
08672-221097

వి స్మార్ట్ యాడ్స్ కేవలం రూ.100/-లకే స్మార్ట్ యాడ్..

సంప్రదించండి
9848667347

శ్రీ శివరామకృష్ణ జ్యోతిష్యాలయము
శంకర మఠం ప్రక్కన, గొడుగుపేట, మచిలీపట్నం.
జాతక పరిశీలన చేసి వివాహ, ఉద్యోగ, వ్యాపార, సంతాన తదితర విషయాల్లో దోషాలకు పరిహారాలు సూచింపబడును.
వివాహ పొంతన పరిశీలింపబడును. సుముహూర్త నిర్ణయం చేయబడును.
సంప్రదించండి :
96407 54054-91828 17435

తక్కువధరకే ప్రకటనలు
ఇల్లు/స్థలం అమ్మలన్నా, కొనాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా, ఉద్యోగం కావాలన్నా, ఉద్యోగులు కావాలన్నా తక్కువ ధరతో విన్యూస్‌లో ప్రకటన ఇచ్చి నిశ్చింతంగా ఉండండి. మరిన్ని వివరాలకు సంప్ర:
9848667347

మస్కిటో డోర్స్&విండోస్
చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్... అల్యూమినియమ్ మస్కిటో డోర్స్&విండోస్ తయారు చేయబడును. మరియు రిపేర్ చేయబడును.
సంప్రదించండి:
చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్
గొడుగుపేట-మచిలీపట్నం
సెల్:9182197822
9121605277

ఆర్గానిక్ తేనె
సెల్:7981850205
ఆర్గానిక్ తేనె
మచిలీపట్నంలో... ఆర్గానిక్ తేనె కోసం సంప్రదించండి:
7981850205

అమ్మబడును
మచిలీపట్నం శివారు రాడార్ కేంద్రం దగ్గర కళ్యాణీటౌన్‌షిప్‌లో 300గజాల ఫ్లాట్ అమ్మబడును. కావల్సిన వారు సంప్రదించండి:
సెల్: 7032931205
సంప్రదించు వేళలు: ఉదయం11 - 2పిఎం

అద్దెకు ఇవ్వబడును
జిల్లా కోర్టు సాయిబాబాగుడి ఎదురురోడ్డులో తూర్పు ఫేస్‌లో 1,2 ఫ్లోర్లలో కమర్షియల్ స్పేస్ అద్దెకు ఇవ్వబడును. బ్యాంకులకు, డాక్టర్లకు మొ॥లగు వారు సంప్రదించండి. లిఫ్ట్ సౌకర్యం కలదు.
సంప్రదించండి:
7997883575
9347576464
9515237110

మచిలీపట్నం పరిసర ప్రాంత ప్రజలకు సదవకాశం
వాటర్ సర్వీసింగ్ & ఇంజన్ ఆయిల్ (జనరల్ సర్వీస్‌తో)
కేవలం రూ. 449/-లకే బైక్ జాబ్ కార్డు ఇవ్వబడుతుంది.
ప్రతి ఒక్కరు ఈ అవకాశమును వినియోగించుకోవలసినదిగా మనవి.
నందిని ఆటోమొబైల్
అన్నిరకముల టూవీలర్ స్పేర్ పార్ట్స్ & ఇంజన్ ఆయిల్స్ మరియు టైర్లు లభించును.
సెల్ : 7396 7396 79
నవరంగ్ ఆటో కన్సల్టెన్సీ
లక్ష్మీటాకీస్ సెంటర్, డి-మార్టు రోడ్, మచిలీపట్నం - 521 002.
సెల్ : 9848520822

వంట మనిషి కావలెను
మచిలీపట్నం జల్లువారితోట డీమార్టు వెనుక నలుగురు గల కుటుంబంనకు వంట మనిషి కావలెను. (నాన్‌వెజ్)
సంప్రదించండి: (ఉదయం10 నుంచి2గంటల)
సెల్:7032931205

స్థలం అమ్మబడును.
డోకిపర్రు వెంకటేశ్వరస్వామి గుడి సమీపంలో నిడుమోలు-కౌతవరం మెయిన్ రోడ్డులో 16సెంట్ల భూమి అమ్మకానికి కలదు. 60-120 సైజులో గల కమర్షియల్ భూమి కావల్సిన వారు వెంటనే సంప్రదించండి:
సంప్రదించండి:
7997883575
9347576464

15 మందికి కారుణ్య నియామక ఉద్యోగ అవకాశాలు

(వి న్యూస్ మచిలీపట్నం): విధి నిర్వహణలో అసువులు బాసిన వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకం కింద ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక నియామక పత్రాలను అందించారు. శుక్రవారం జిల్లాపరిషత్ లో 15 మందికి కారుణ్య నియామకం కింద ఉద్యోగ అవకాశాలు కల్పించడం తో పాటు 5 గురికి ప్రమోషన్లు కల్పిస్తూ మొత్తం 20 మందికి ఉమ్మడి కృష్ణా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో విధులను కేటాయిస్తూ నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వర్తిస్తూ చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు న్యాయం చేసేలా, నియామకంలో ఎలాంటి అవినీతికి తావు లేకుండా వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అంకిత భావంతో పనిచేయాలని, తెలియని విషయాలను సీనియర్ల నుంచి నేర్చుకుంటూ భవిష్యత్తులో ప్రమోషన్లు పొందాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులకు ఏ లోటూ రాకుండా చూసుకుంటూ కుటుంబానికి ఆసరాగా నిలవాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు అగ్నికి ఆహుతయింది

(వి న్యూస్ పెడన): పెడన మండలం బల్లి పర్రు గ్రామం శుక్రవారం ముద్దునేని సావిత్రమ్మ అనే ఒక అవ్వ ఇల్లు అగ్నికి ఆహుతయింది. మంత్రివర్యులు జోగి రమేష్ ఆదేశాల మేరకు 5000 రూపాయలు ఆర్థిక సాయం చేసిన పెడన మండల వైఎస్సార్సీపీ నాయకులు,హొమండల కన్వీనర్ కొండవీటి నాగబాబు, మండల ఎంపీపీ రాజుల పార్టీ అచ్యుత రావు , మండలం మార్కెట్ యార్డ్ చైర్మన్ రామానాయుడు , వైసిపి నాయకులు బెజవాడ నాగబాబు ,హొహొవైసీపీ నాయకులు సింగంశెట్టి రాంబాబు, బల్లిపర్రు వైసిపి నాయకులు బెనర్జీ , ఆ అవ్వకు నీకు ఏ కష్టం వచ్చినా మేమున్నామంటూ ధైర్యాన్ని ఇచ్చారు.

బ్యాగులు పంపిణీ

(వి న్యూస్ మచిలీపట్నం): శుక్రవారంహొపిఆర్టి ఏపీ 102/18 కృష్ణా జిల్లా శాఖ అధ్యక్షులు పెద్ది బోయిన శ్రీనివాస రావు నాయకత్వంలో డీఈవో కార్యాలయంలో అందరూ డివై ఈవోలకు సూపరెంట్ లకు సీనియర్ అసిస్టెంట్లకు అందరూ స్టాఫ్ మెంబర్స్ కు పిఆర్టియు ఏపీ కృష్ణాజిల్లా నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ బ్యాగులు పంపిణీ చేయడం అయింది జిల్లాకు సంబంధించిన వాల్ క్యాలెండర్ స్టిక్కర్ క్యాలెండర్ ని కూడా డి వై ఓ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం అయింది ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి మేడ బాబ్జి జిల్లా నాయకులు కోసూరు ఈశ్వరరావు గొరిపర్తి శ్రీనివాసరావు పాషా కంకిపాడు మండల శాఖ బాధ్యులు విష్ణు తదితరులు పాల్గొన్నారు.హొ

బీరు బాటిల్స్ తో దాడి ఇద్దరికి తీవ్ర గాయాలు

(విన్యూస్ -మచిలీపట్నం): కృష్ణాజిల్లా మచిలీపట్నం దుర్గా బార్ %డ% రెస్టారెంట్ వద్ద ఇద్దరు వ్యక్తులపై బీరు బాటిల్స్ తో దాడి చేయడంతో తీవ్రంగా గాయలపాలయ్యారు. గాయపడిన వ్యక్తులలో ఒకరు ఇనకుదురు పేట కు చెందిన ఎం. డీ ఇలియాస్ కాగా మరొకరు సుకర్లబాద కు చెందిన హైదర్. బాధితులను 108 వాహనంలో మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి స్థానికులు తరలించారు.హొక్షతగాత్రులను మెరుగైన చికిత్స కోసం విజయవాడ ఆసుపత్రికి తరలించారు.

కూచిపూడి ఎస్ఐ గా డి సందీప్ బాధ్యతలు స్వీకరించారు

(వి న్యూస్ కూచిపూడి): కూచిపూడి పోలీసుస్టేషన్ నూతన ఎస్ఐ గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన డి సందీప్. ఆయన కృష్ణాజిల్లా చల్లపల్లి పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై కూచిపూడి వచ్చారు. ఎస్ఐ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో రాజీ పడే ప్రసక్తే ఉండదని, ప్రజల సహకారంతో మంచి సేవలు అందించేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు. స్టేషన్ సిబ్బంది నూతన ఎస్ ఐ డి సందీప్ కు సాదర స్వాగతం పలికారు.

కె.పి.రెడ్డయ్య భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా.అపరాజిత సింగ్

(వి న్యూస్ పెనమలూరు): పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలుసు పార్థసారథి తండ్రి (కె పి రెడ్డయ్య) శుక్రవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు.ఆయన భౌతిక కాయాన్ని విజయవాడలోని బందర్ రోడ్డు స్వరాజ్ మైదానం ఎదురుగా ఉన్న శాసన సభ్యులు కె. పార్థసారథి క్యాంపు నివాసంలో సందర్శనార్థం ఉంచారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా.అపరాజిత సింగ్ కె.పి.రెడ్డయ్య పార్థివ దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు.హొ

మాజీ ఎంపీ కేపీ రెడ్డయ్య మరణం తీరనిలోటు

(వి న్యూస్ మచిలీపట్నం): బందరు పార్లమెంట్ మాజీ ఎంపీ కేపీ రెడ్డయ్య మరణం తీరనిలోటని రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర అధ్యక్షుడు, వేమూరి రామకృష్ణారావు, రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన మచిలీపట్నం పార్లమెంటు అధ్యక్షుడు, పి వి ఫణి కుమార్ లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వేమూరి రామకృష్ణారావు, పివి ఫణి కుమారులు మాట్లాడుతూ మచిలీపట్నంలో స్వర్గీయ ఏకైక తెలుగు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కాంస్య విగ్రహం ఏర్పాటు చేయుటలో ఎంతో సహకరించారని, అలాగే బ్రాహ్మణులకు ఎంతో అండగా ఉండే వారిని అలాంటివారు లేని లోటు తీరనిదని, ఆయన ఆరోగ్యంగా ఉన్నంతకాలం స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి,, వర్ధంతి కార్యక్రమాలకు ప్రతి సంవత్సరం హాజరవుతూ ఉండేవారని అలాంటివారు లేని లోటు ఎంతో తీరని ది అని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

జడ్పీలో పదోన్నతులు

(వి న్యూస్ మచిలీపట్నం): జిల్లా పరిషత్ యాజమాన్య పరిధిలోని కార్యాలయం లు, పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్, టైపిస్ట్, ఆఫీస్ సభార్డినెట్ లు గా 16 మందికి, పదోన్నతి పై సీనియర్ అసిస్టెంట్ లు గా 4గురికి, లాబ్ అసిస్టెంట్ నుండి జూనియర్ అసిస్టెంట్ గా ఒకరికి ఉత్తర్వులను జడ్పీ ఛైర్పర్సన్ ఉప్పల హారిక, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి జి. శ్రీనివాసరావు లు అందజేశారు.

వుడత్తు వెంకటేశ్వర్లు అండ్ సన్స్ వారి
ప్రొ॥ వుడత్తు దుర్గాప్రసాదరావు
సెల్: 9849722693
మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు
సంక్రాంతి శుభాకాంక్షలు....
కామాక్షి జ్యూయలర్స్
వెండి, బంగారు నగల వ్యాపారం
డో.నెం: 6/257-1, మేదరుబజార్,
మచిలీపట్నం.
08672-(S)223693, (R)223250

మా ఖాతాదారులకు, నగర ప్రజలకు
సంక్రాంతి
శుభాకాంక్షలు
స్పేర్స్ మరియు సర్వీసింగ్ మా ప్రత్యేకత
నవ్యసాయి ఎంపోరియం
అన్ని రకముల కంపెనీల మిక్సీలు, కుక్కర్లు, గ్రైండర్లు, గ్యాస్‌స్టవ్‌లు, హోల్ సేల్‌గా లభించును.
రాధికా థియేటర్ పక్కన, మెయిన్ రోడ్, మచిలీపట్నం.
సెల్: 9247368334, 9959767011

ముగిసిన సౌత్ జోన్ షూటింగ్ బాల్ పోటీలు : బాల, బాలికల విజేత ఆంధ్రప్రదేశ్ జట్టు

(వి న్యూస్ విజయవాడ): స్థానిక ఎనికేపాడు లోని విజయ ఇంజనీరింగ్ కళాశాల క్రీడా మైదానంలో గత రెండు రోజులుగా జరుగుతున్న 2వ ఆంధ్రప్రదేశ్ అంతర్ రాష్ట్రాల సీనియర్, బాల బాలికల షూటింగ్ బాల్ పోటీలలో బాల బాలికల విభాగంలో ఆంధ్రప్రదేశ్ ఇరు జట్లు టైటిల్ని కైవసం చేసుకున్నాయి. బాలికల విభాగంలో ద్వితీయస్థానం తెలంగాణ సాధించగా పాండిచేరీ జట్టు తృతీయ స్థానంతో సరిపెట్టుకుంది. ఈ బహుమతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వికాస్ కాలేజీ ఐటీ హెడ్ వై విజయ , ఫెడరేషన్ అబ్జర్వర్ జీత్ రాజ్ తోమర్, ఆంధ్ర ప్రదేశ్ షూటింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పరుశు రాముడు , ఉపాధ్యక్షులు మురళి, అనిల్ పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేసారు. స్టాలిన్ మాట్లాడుతూ షూటింగ్ బాల్ క్రీడ వాలీబాల్ క్రీడలను పోలింగ్ ఉందని క్రీడాకారుల పోటీలను చూస్తుంటే చాలా ఆసక్తిగా ఉందని షూటింగ్ బాల్ క్రీడకు భవిష్యత్తులో మంచి ఆదరణ లభించాలని కోరుకుంటున్నానని తెలిపారు. మరో అతిథి వై విజయ ప్రసంగిస్తూ ప్రతి సంవత్సరం కృష్ణాజిల్లాలో షూటింగ్ బాల్ పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా అయిపోయిందని తెలిపారు. అనంతరం ప్రధాన కార్యదర్శి పరుశ రాముడు మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ ఇంత విజయవంతంగా జరగడానికి పూర్తి సహకారం అందించిన విజయ ఇంజినీరింగ్ విద్యాసంస్థల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతూ భారత ప్రభుత్వ క్రీడా మంత్రిత్వ శాఖ చే గుర్తించబడిన షూటింగ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకి తాము అనుబంధంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పనిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రెటరీ విజయ్ కుమార్ గోగులమూడి , ఎన్టిఆర్ జిల్లా కార్యదర్శి శ్రావణి వివిధ జిల్లాల కార్యదర్సులు గణేష్, న్యాయ నిరనేతలు మురళి, పరమేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బందరు పోర్ట్ నిర్మాణం నకు అన్ని అనుమతులు మంజూరు - ఎం పి బాలశౌరి

(వి న్యూస్ మచిలీపట్నం): ఢిల్లీ లో శుక్రవారం జరిగిన ఈ ఏ సి ఎక్స్పర్ట్ అప్రైసల్ కమిటీ సమావేశంలో బందర్ పోర్ట్ నిర్మాణం నకు సంబందించిన పర్యావరణ అనుమతులు అన్ని మంజూరు చేసినట్లు సంబంధిత మంత్రి వర్యులు భుపెందర్ సింగ్ తెలియచేశారని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ అనుమతులు మంజూరు కావడం వలన ఇక బందర్ పోర్ట్ నిర్మాణానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా పనులు ప్రారంభం అవుతాయని,హొత్వరలోనేహొముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా పనులు ప్రారంభం అవుతాయని, తద్వారా బందర్ ప్రజల చిరకాల వాంఛ నెరవేరే రోజు వచ్చిందని, ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి కి, ఇటువంటి గొప్ప పనిలో ఒక పార్లమెంటు సభ్యునిగా నాకు కూడా భాగస్వామ్యం కల్పించినందుకు, అలాగే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి, సంబంధిత మంత్రి వర్యులు భూపెందార్ సింగ్ కు పార్లమెంటు సభ్యులు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.

Owned by EDITOR and Publisher: PREM NATH THOKALA, 26/152, Buttaipet, Machilipatnam, Krishna Dist.,Printed at Sri Lakshmi Ofset
Printer binders, D.no : 32-26-126/13, opp BSNL Bhavan, Chuttagunta, Vijayawada-4. ph:08672 227347.,cell 9848667347 - RNI NO: APTEL/2015/65279